నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం
8 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు


# నారీ.. మోగించు భేరీ..!!

మహిళా లోకం శక్తికి ప్రతీకగా నిర్వహించే పండుగ, మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుక, మహిళా సాధికారత దిశగా నడిపించటం కోసం నిర్వహించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గుర్తింపు పొందింది. మహిళలను ఆకాశంలో సగం అవనిలో సగం అంటారు. అటువంటి మహిళా లోకం శక్తికి ప్రతీకగా నిర్వహించే పండుగ, మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుక, మహిళా సాధికారత దిశగా నడిపించటం కోసం నిర్వహించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ప్రతి ఏడాది మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుండి పుట్టుకొచ్చింది. దాదాపు శతాబ్దానికి ముందు నుంచే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు మార్చి 8వ తేదీన మహిళలకు ప్రత్యేకమైన రోజుగా గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుతున్నారు. 1908లో తక్కువ పనిగంటలు, మెరుగైన జీతం, ఓటు వేసే హక్కు కోసం యూఎస్ లోని న్యూయార్క్ సిటీలో 15 వేల మంది మహిళలు ప్రదర్శన చేశారు. నాడు మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. స్త్రీ లేకపోతే జననం లేదు.గమనం లేదు. సృష్టిలో జీవం లేదు. అసలు సృష్టే లేదు. ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. క్లారా జెట్ కి అనే ఒక మహిళ 17 దేశాల ఇంటర్నేషనల్ ఉమెన్ కాన్ఫరెన్స్ సదస్సులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించాలని తొలిసారిగా ప్రతిపాదన చేసింది. దీంతో కాన్ఫరెన్స్ కు.వచ్చిన అన్ని దేశాల నుంచి మద్దతు లభించింది. అప్పటినుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.1975 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి గుర్తించి ప్రతి ఏటా అంతర్జాతీమహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది...

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- ఆకాశంలో సగం.... అవనిలో సగం..!!
- హక్కుల కోసం ఉద్యమాల బాట పట్టిన మహిళలు
- మహిళా సమస్యల పరిష్కారానికి పాలకుల చిత్తశుద్ధి అవసరం





ఎన్నో దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న విజయమిది. రాజకీయంగా, ఆర్థికంగా,సా మాజికంగా ఉన్నత శిఖరాల్లో నిలబడిన మహిళకు ఇంకా లింగ వివక్ష, హింస, దురాగతాలు తప్పడం లేదు.పోరాడి సాధించుకున్న దినం.. కొన్ని సమస్యలు ఉన్నా నేడు అన్నింటా సాధికారిత దిశగా అడుగులు.. పడుతున్న. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రస్థానం ఇది.. "పట్టు విడవకుండా చేసే ప్రయత్నం చివరికి విజయాన్ని చేకూరుస్తుంది. దీనిని ఒక రోజులో సాధించలేం..'

నిజమే.. మహిళా దినోత్సవాన్ని సాధించుకోవడానికి పలు దేశాల్లోని మహిళలు దశాబ్దాలుగా పోరాటాలు చేయాల్సి వచ్చింది. మహిళలు అంతరిక్షం నుంచి కుటుంబం దాకా సాధించిన ప్రగతి ఒక్క రోజులో సాధ్యం కాలేదు. ఎన్నో దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న విజయమిది. ఆకాశంలో సగం.. అన్నింటా సగం అనే మహిళలకు అన్నిచోట్ల ఇబ్బందులే ఎదురవుతున్నాయి. పురుషాధ్యి కత నుంచి స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక, రాజకీయ సమానత్వానికి చట్టాలు తీసుకొచ్చినా ఇంకా పోరాటాలు చేయక తప్పడం లేదు. నాడు చికాగోలో ప్రారంభమైన మహిళా దినోత్సవం ఇప్పుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా మారిపోయింది. వివిధ దేశాల్లోని ప్రభుత్వాలు ఈ రోజును ప్రత్యేకంగా గుర్తిస్తున్నాయి. రాజకీయాల్లో రిజర్వేషన్, ఆస్తిహక్కు కల్పించినా లైంగిక దాడులు మాత్రం పలుచోట్ల జరుగుతూనే ఉన్నాయి. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

మహిళలు తమ బాధలు, సమస్యలనుచర్చించుకోవడానికి, నలుగురితో పంచుకోవడానికి ఒక రోజు ఉండాలని నిర్ణయించారు. ఆ రోజును మహిళా దినోత్సవంగాప్రకటించారుతొలిసారి అమెరికాలోని చికాగోలో 1908 మే 3న సమావేశంనిర్వహించారు. 1910 ఆగస్టులో అంతర్జాతీయ మహిళా సమావేశం కోపెన్‌హాగన్‌లో జరిగింది.

**ఇక్కడే నాంది పలికింది**

అమెరికాలోని కొంతమందితో ప్రేరణ పొందిన జర్మన్ సామ్యవాద లూయిస్ జియట్జ్ మహిళలు ఏటా మహిళాదినోత్సవం నిర్వహించాలని తీర్మానం

మిగతా 3వ పేజీలో





## జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా
# నాగబాబు నామినేషన్ దాఖలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికకి కూటమి తరపున జనసేన అభ్యర్థిగా నాగబాబు శుక్రవారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, నారా లోకేష్చబీజేపీ శాసనపక్ష నేత పి.విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తో కలిసి రిటర్నింగ్ అధికారి వనితా రాణి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు సందర్భంగా కూటమి ఎమ్మెల్యేలు నాగబాబుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబుపై
# తెదేపా అధిష్ఠానం ఆగ్రహం

**వివరణ కోరిన అధిష్టానం**
**ఎక్సైజ్ కార్యాలయం వద్ద చదలవాడ ధర్నా**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారంపై తెదేపా అధిష్ఠానం సీరియస్ అయింది. గురువారం ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో చదలవాడ హల్‌చల్ చేశారు. ఆయన వ్యవహరించిన తీరు సరికాదని పార్టీ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటనపై వివరణ ఇవ్వాలని తెదేపా కేంద్ర కార్యాలయం ఆదేశించింది.

**అసలేం జరిగిందంటే...**

అరవిందబాబు ఎక్సైజ్ కమిషనరేట్‌లో గురువారం సాయంత్రం 3 గంటల పాటు రచ్చ రచ్చ చేశారు. ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్‌కుమార్ లేని సమయంలో ఆయన ఛాంబర్‌లోకి ప్రవేశించి రభస చేశారు. తొలుత యాంటీ రూమ్ లోపలికి వెళ్లి దిండ్లు తెచ్చుకున్నారు. ఛాంబర్‌లో కొంతసేపు సోఫాపై కూర్చున్న ఆయన ఆ తర్వాత నేలపై

మిగతా 3వ పేజీలో





# పుట్ట గొడుగుల్లా వెలిసిన మద్యం షాపులు

- తెల్లవారుజామునే తెరుచుకుంటున్న మద్యం షాపులు
- నిద్రపోతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
- బెల్టు షాపులు మారుతున్న సిగరెట్ దుకాణాలు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గాల్లో బెల్లు షాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి. మందు బార్లు సిగరెట్ దుకాణాలు తదితరం అందించే బెల్ట్ షాపులుగా మారిపోతున్నాయి.. కొన్నిచోట్ల మంచినీళ్ల దుకాణం మంచినీళ్లు దొరకటం కన్నా ముందు షాపులో మందే ఎక్కువగా దొరుకుతుంది నిబంధనలను తుంగలో తొక్కుతూ వైన్ షాపులో వెలుస్తున్నాయి. తనిఖీలు చేయాల్సిన ఎక్స్ఛేంజ్ అధికారులు పరిధి తనుకు ఏమాత్రం పట్టనట్య నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న వైనం మనకు కళ్ళకు కట్టినట్టు కనపడుతుంది సిండికేట్‌లో

మిగతా 3వ పేజీలో

## సెలవు రోజుల్లోను పనిచేయనున్న జిఎంసి క్యాష్ కౌంటర్లు

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : 2024-25 సంవత్సరము ఆస్తి పన్ను, బకాయిలను చెల్లించుటకు మరో 3 వారాలు మాత్రమే గడువు ఉన్నందున పన్ను చెల్లింపుదార్లకు వీలుగా రెండవ శని, ఆదివారాలు శెలవు రోజుల్లో కూడా క్యాష్ కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయని పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు ఈ నెలాఖరులోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు, నీటి పన్నులు పూర్తిగా చెల్లించాలని తెలిపారు. ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ యధావిధిగా ఉంటుందన్నారు. పన్నులు చెల్లింపునకు కేవలం 3 వారాలే మాత్రమె గడువు ఉన్నందున ఈ నెల 8, 9 శెలవు రోజులైన రెండవ శనివారం, ఆదివారాల్లోను జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్ల యందు నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్ను చెల్లించని మొండి బకాయిదార్లకు ఆస్తుల సీజ్ కు చేయడానికి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అన్న క్యాంటీన్ల వద్ద మౌలిక వసతులు కల్పించండి

**ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించిన నగర కమిషనర్**




**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పన చేపట్టాలని నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని జిఎంసి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద లైట్లు, ట్యాప్ లు సక్రమంగా ఉండేలా ఇంజినీరింగ్ అధికారులు, క్యాంటీన్ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండేలా ప్రజారోగ్య అధికారులు ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చుట్టగుంట క్యాంటీన్ వద్ద ఫ్లోర్ కుంగిన ప్రాంతాల్లో మరమత్తు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. అలాగే క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలన్నారు.

## కెఎల్ యులో ప్రారంభమైన సురభి వేడుకలు



**: తాడేపల్లి, మేజర్ న్యూస్:** కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ప్రతీ ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సురభి వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ ఐఎఎస్, గౌరవ అతిథులుగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ దర్శకులు కరుణ కుమార్ పాల్గొని హాజరయి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరయిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ ఐఎఎస్ మాట్లాడుతూ కెఎల్ వర్శిటీలో జరుగుతున్న విద్యార్థుల సంభరాలను చూస్తుంటే తన కళాశాల విద్యాభ్యాసం గుర్తుకు వస్తుందన్నారు. కెఎల్ వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ మాట్లాడుతూ కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ వడ్డేశ్వరం లోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లో శుక్ర, శని వారాలు జరగుతున్న జాతీయ స్థాయి సురబి వేడుకలకు దేశ వ్యాప్తంగా ఆయా యూనివర్శిటీలు, కళాశాలలకు చెందిని విద్యార్ధినీ, విద్యార్ధులు తమ పేరులను నమోదు చేసుకుని ఈ వేడుకలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం 2023-2024 విద్యా సంవత్సరంలో చదువులో, క్రీడల్లో, ఎన్ సిసి, ఎన్ ఎస్ఎస్ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్ధులకు, ఉత్తమ అద్యాపకులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, సురబి చైర్ పర్సన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ హబీబుల్లా ఖాన్ ,కన్వీనర్ సాయి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై నరసింహుడు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన శుక్రవారం స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింపచేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు ఆ విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు దివి అనంతపద్మనాభచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు.

# టెక్నాలజీ సమాజానికి కొత్త అవకాశాలు అందిస్తోంది

- ల్లాయిడ్ హెల్త్ కేర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ మహేష్ కవథేకర్
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ కాన్ఫరెన్స్




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

టెక్నాలజీ మరియు సస్టైనబిలిటీ పరంగా మేనేజ్‌మెంట్ విభాగం రూపాంతరం చెందుతూ.... పరిశ్రమలకు, వ్యాపారాలకు, సమాజానికి కొత్త అవకాశాలు అందిస్తోందని ల్లాయిడ్ హెల్త్ కేర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ మహేష్ కవథేకర్ అన్నారు. ఈ మార్పులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా విద్యార్థులు మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ల్లాయిడ్ హెల్త్ కేర్ ఆర్థిక సౌజన్యంతో “ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నావిగేటింగ్ ద ఫ్యూచర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విత్ టెక్నాలజీ అండ్ స్రస్టైనబిలిటీ ” అనే అంశంపై రెండు రోజుల పాటు బ్లెండెడ్ మోడ్‌లో నిర్వహించే అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ల్లాయిడ్ హెల్త్ కేర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ మహేష్ కవథేకర్ మాట్లాడుతూ ఆటోమేషన్, ఏఐ, డేటా ఎనలిటిక్స్ ద్వారా వ్యాపార నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు. నిర్ణయాలు వేగంగా, కచ్చితంగా తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ ద్వారా పరిశ్రమలు పూర్తిగా డిజిటల్ పరివర్తన చెందుతాయన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన జోధ్‌పూర్‌లోని ఐఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ క్రిష్ణ కుమార్ బలరామన్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఆటోమేషన్, డేటా ఆధారిత వ్యూహాల రూపకల్పన వల్ల మార్కెటింగ్, ప్రొడక్షన్ మరియు వినియోగదారుల విశ్లేషణ మరింత మెరుగవు తుందన్నారు. పరిశ్రమల్లో వ్యర్థ పదార్థాల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలను అమలు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణకు దోహదప డుతుంది. రియల్ టైమ్ డేటా ద్వారా సరుకు రవాణా సమయాన్ని తగ్గించవచ్చు, వ్యయ నియం త్రణ సాధ్యమవ ుతుందన్నారు. డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, మరియు సస్టైనబిలిటీ మేనేజ్‌మెంట్ లాంటి కొత్త రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతు న్నాయని విద్యార్థులకు తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సులు, మెట్రో రైలు సిస్టమ్‌లు మరియు స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఉపయోగం పెరుగు తోందన్నారు. గ్రీన్ బిల్డింగ్ టెక్నాలజీలు ఉపయో గించి తక్కువ ఇంధనం వినియోగించే గృహాలను నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. నీటి వినియోగం తగ్గించే స్మార్ట్ సిస్టమ్‌లు అమలు అవుతున్నాయని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనంతపురం జేఎన్‌టీయూ ప్రొఫెసర్ టీ.నారాయణ రెడ్డి, పటియాలలోని థాపర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ రవి కిరణ్, గుంటూరు డివిజన్ ఐటీసీ – హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ దెబాసిష్ హైత్, నాగ్‌పూర్‌లోని ఐఐఎం ప్రొఫెసర్ స్వామి పెరుమాండ్ల, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్. రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్సలు

**యూని పోర్టల్ వాట్స్ విధానంలో ఊపిరాడక ఇబ్బంది పడుతున్న వ్యక్తికి ప్రాణదానం**




**గుంటూరు మేజర్ న్యూస్ :** మినిమల్లి ఇన్వెజ్ పద్ధతిలో శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తికి, తరచూ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న మహిళకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మినిమల్లి ఇన్విజివ్ ( చిన్న గాటుతో) యూని పోర్టల్ వాట్స్ విధానంలో గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్లో అరుదైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. గుంటూరు కు చెందిన 60 సంవత్సరాల వ్యక్తి బీపీ, షుగర్ తో బాధపడుతూ అకస్మాత్తుగా ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ అత్యవసర పరిస్థితుల్లో మూడు రోజుల క్రితం కిమ్స్ శిఖర హాస్పిటల్ కు తీసుకువచ్చారు. చీఫ్ కన్సల్టెంట్ థొరాసిక్, మినిమల్ యాక్సిస్ సర్జన్ డాక్టర్ ఖాజా అబ్దుల్ మోయిన్ బేగ్ నేతృత్వంలో వెంటనే రోగిని పరీక్షించగా కుడి వైపు ఊపిరితిత్తిలో గాలిబుడగ ఏర్పడి అది పగిలిపోయి లంగ్ పూర్తిగా కుంచించుకు పోయినట్లు గుర్తించారు. యూని పోర్టల్ వాట్స్ విధానంలో చిన్న గాటుతో శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఇలాంటి శస్త్ర చికిత్సలను బైపాస్ సర్జరీ లో పెద్దకోత లేకుండా నిర్వహించామన్నారు, ఈ రోగి అత్యవసర పరిస్థితిని పరిగణలోకి తీసుకొని యూని యూని పోర్టల్ వాట్స్ విధానంలో కేవలం గంటన్నరలోని శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించామని డాక్టర్ ఖాజా అబ్దుల్ మోయిన్ బేగ్ తెలిపారు. మరో కేసులో విజయవాడకు చెందిన 38 సంవత్సరాల గృహిణి తరచూ లంగ్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఇబ్బంది పడుతూ హాస్పిటల్ కు తీసుకువచ్చారని, ఈ మహిళను పరీక్షించిన డాక్టర్ల బృందానికి లంగ్ ఎడమవైపు కింది భాగంలో నీటి గడ్డ లాంటిది ఉండడాన్ని గుర్తించారు. ఈమెకు కూడా యూని పోర్టల్ వాట్స్ విధానంలో శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. శస్త్ర చికిత్స పూర్తయిన మూడు రోజుల్లోనే ఇద్దరు పేషెంట్స్ డిశ్చార్జ్ చేశామని, శాస్త్ర చికిత్సలో అనస్తీసియా, క్రిటికల్ కేర్ విభాగాలకు చెందిన నిపుణుల సహకారంతోనే అరుదైన శాస్త్ర చికిత్సలను నిర్వహించడం జరిగిందని డాక్టర్ అబ్దుల్ మోయిన్ బేగ్ తెలిపారు. ఈ రెండు కేసుల్లో సమస్యల కారణాలు వేరువేరు అయినా ఇద్దరికీ యూని పోర్టల్ వాట్స్ విధానంలో అరుదైన శస్త్ర చికిత్సలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా విజయవంతంగా నిర్వహించినందుకు కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని, కిమ్స్ శిఖర హాస్పిటల్ సి ఓ ఓ సుధాకర్ జాదవులు డాక్టర్ల బృందాన్ని అభినందించారు.

## సంగీతం అంటే ఇష్టపడే వారిని కలవడం అదృష్టం

**ప్రముఖ సింగర్ సునీత**
**సీకే కన్వెన్షన్ హాలులో నేడు సునీత మ్యూజిక్ షో**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** సంగీతం అంటే ఇష్టపడే వారిని కలవటం ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని ప్రముఖ సింగర్ సునీత అన్నారు. బి.ఎస్.పి గోల్డ్ అండ్ డైమండ్స్ సమర్పణలో కాత్యా అండ్ కశ్విక్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ అనూప్ ఈవెంట్స్ వారి సునీత ఉపద్రుష్ట లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రాత్రి సీకే కన్వెన్షన్ హాలులో మ్యూజిక్ షో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి వివరాలను ఆమె కన్వెన్షన్ హాలులో శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో వివరించారు. శనివారం సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 11:00 వరకు షో జరుగుతుందని చెప్పారు. మంచి పాటలు విని జ్ఞాపకాలను గుండెల్లో పదిలుపరచుకొని వెళ్లాలని తెలిపారు. మహిళా దినోత్సవం పై స్పందిస్తూ ప్రతిరోజు మహిళా దినోత్సవమేనని అన్నారు. మహిళలు లేకపోతే రోజు గడవడం కష్టమని తెలిపారు. భౌతికంగా వేరైనా అందరూ ఒకటేనని అన్నారు. ఈ ప్రాంతానికి వచ్చిన సమయంలో చిన్నప్పుడు విజయవాడ గుంటూరులో సంగీతం నేర్చుకున్న నాటి తాలూకు జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని అన్నారు. ఆరోజులతో పోల్చుకుంటే నేడు ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందిందని తెలిపారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.వి. నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి కళాశాల పాలక మండలి చైర్మన్ జూపూడి రంగరాజు గారు అధ్యక్షత వహించి మన భారతీయ సాంప్రదాయాలు, విలువలు, మనం మహిళలకు ఇచ్చిన ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు తెలియ చేస్తూ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆచార్య ఎన్.జి రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ, అసోసియేట్ డీన్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్ ఎం సి ఎస్ డాక్టర్ ఎం. ఎస్. చైతన్య కుమారి, విశిష్ట అతిథి డాక్టర్ శిల్పా చౌదరి నల్లపనేని ఆస్టర్ రమేష్ హాస్పిటల్ మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమం అనంతరం కళాశాల యాజమాన్యం వారు అతిథులను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మూర్తి , కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదన రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. ప్రత్యూష, ఫార్మా, డి, డైరెక్టర్ డాక్టర్ పి. సీతారామయ్య , విమెన్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. ఇందిరా ప్రియదర్శిని అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం : జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



జిల్లాలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రతి నియోజక వర్గంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ డెవలపె మెంట్ కార్యక్రమంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధ్యక్షతన జిల్లా ఇండస్ట్రీయల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. సమావేశంలో అజెండాకు సంబంధించి చర్చించిన అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో ఎమ్ఎస్ఎంఈ క్లస్టర్లు ఏర్పాటుకు అనుకూలమైన భూములను పరిశ్రమల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వెంటనే గుర్తించా లన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో గోల్డ్ స్మిత్, హ్యాండ్లూమ్ క్లస్టర్ల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. సింగిల్ డెస్క్ లో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సంబంధిత శాఖలు సక్రమంగా వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా నిర్దేశిత సమయంలో సక్రమంగా పరిష్కరించా లన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పెండింగ్ దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలన్నారు. పిఎంఈజీపీ కి పథకంలో ఎంఎస్ఎంఈ లకు మంజూరు చేసిన రుణాలు వెంటనే అందించి యూనిట్లు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ కోసం నిర్దేశిత ధృవపత్రాలను దరఖాస్తు సమయంలో అందించని ఎంఎస్ఎంఈ లకు అవసరమైన ధృవపత్రాలు వెంటనే అందించాలని తెలియజేయాలని, అప్పటికీ స్పందించకపోతే సంబంధిత దరఖాస్తు లను తిరస్కరించాలన్నారు. జిల్లాలో 49 ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ ఇంట్రస్ట్ సబ్సిడీ, రీయింబర్స్మెంట్ ఆఫ్ పవర్ కాస్ట్ సబ్సిడీకి సంబంధించి రూ.2,12,79,045 మంజూరు చేస్తూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆమోదించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మి, జిల్లా ఉప రవాణ కమిషనర్ సీతారామిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, జిల్లా భూగర్భజలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వందనం, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ బీ హెచ్ మనోరమ, డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం వీ శివకుమార్, కార్మిక శాఖ సహాయక కమిషనరు కృష్ణవేణి, ఏపీఐఐసీ జీఎం , నాబార్డు డీడీఎం శరత్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నైపుణ్యాధికారి అధికారి సంజీవ్ రావు,మార్కెటింగ్ శాఖ ఏడి రాజబాబు, చాంభర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఆతూకూరి ఆంజనేయులు, దళిత మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల చాంభర్ రీజినల్ హెడ్ పరిమణ, ఎస్ఎస్సీఐ రీజినల్ హెడ్ పరిమణ, ఎఫ్ ఏ పీ ఎస్ ఐ ఏ కో ఆర్డినేటర్ అజయ్ కుమార్, పాల్గొన్నారు.

## నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబుపై తెదేపా అధిష్ఠానం ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

పడుకొని తాను చెప్పినట్లుగా ఆదేశాలివ్వాలంటూ భీష్మించారు. ఎక్సైజ్ ఉన్నతాధికారులు పదే పదే ఆయనకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా వినలేదు. దీంతో ప్రభుత్వ, పార్టీ పెద్దల దృష్టికి ఈ విషయం వెళ్లింది. ఆయన్ను ఎక్సైజ్ కమిషనరేట్ నుంచి వెనక్కి రావాలని చెప్పేందుకు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఫోన్ చేసినా.. అరవిందబాబు స్పందించలేదు. గురువారం మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకూ ఈ హడావుడి, రభస చోటుచేసుకుంది.

**పొరుగుసేవల ఉద్యోగుల్ని నియమించాలంటూ..**

నరసరావుపేటలోని ఏపీఎస్బీసీఎల్‌కు చెందిన ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న 10 మంది పొరుగు సేవల ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో తాను చెప్పిన వారిని నియమించాలంటూ ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్‌కుమార్‌కు మధ్యాహ్నం 1 గంట సమయంలో వినతిపత్రమిచ్చారు. తాను మళ్లీ గంటలో వస్తానని అప్పటికంతా కొత్త వారికి నియామక ఉత్తర్వులు సిద్ధం చేయాలని ఆదేశించారు. వినతిని పరిశీలిస్తామని కమిషనర్ చెప్పినా లెక్కచేయకుండా బయటకు వెళ్లిపోయారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటల సమయంలో కమిషనరేట్‌కు వచ్చారు. ఆ సమయంలో కమిషనర్ అందుబాటులో లేరు. సిబ్బంది అదే విషయాన్ని అరవిందబాబుకు చెప్పినా ఆయన వినకుండా.. ఛాంబర్ లోపలికి వెళ్లి రచ్చరచ్చ చేశారు. చివరికి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలంటూ నరసరావుపేట డిపో మేనేజర్‌కు ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలు పంపించడంతో శాంతించి.. ఛాంబర్ నుంచి అరవిందబాబు బయటకు కదిలారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ విధులలో నిర్లక్ష్యం వద్దు : నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ జిల్లా వేడుకలను జిల్లా కలెక్టర్ కేటాయించిన విధుల మేరకు అందరూ సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో శనివారం జరగనున్నజిల్లా మహిళా దినోత్సవ వేడుకల ఏర్పాట్లను డిఆర్డీఏ పిడి విజయలక్ష్మీ, ఐసిడిఎస్ పిడి ఉమాదేవి, మెప్మా పిడి విజయలక్ష్మీ, జిల్లా సరఫరా అధికారి కోమలి పద్మ, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, జీఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, ఉపా సెల్ పిఓ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ జిల్లా వేడుకలు గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో శనివారం ఉదయం జరగనున్నాయన్నారు. వేడుకల నిర్వహణకు శాఖల వారీగా కలెక్టర్ కేటాయించిన విధుల మేరకు ప్రతి అధికారి సమన్వయంతో కృషి చేయాలన్నారు. వేడుకల నిర్వహణలో భాగంగా స్టేజి ఏర్పాటు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం, స్టేజి నిర్వహణ, స్టాల్స్ ఏర్పాటు, జ్ఞాపికలు, స్నాక్స్ వంటి ఏర్పాట్లకు ఆయా శాఖల వారీగా ప్రత్యేకంగా సిబ్బందిని పర్యవేక్షణ కోసం కేటాయించుకోవాలన్నారు. జిఎంసి నుండి హాజరైన వారికి త్రాగునీటి సౌకర్యం, ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడతామని తెలిపారు.

# పుట్ట గొడుగుల్లా వెలిసిన మద్యం షాపులు

**(మొదటి పేజీ తరువాయి)**

అధికారులకు కూడా వాటాలు వెళుతున్నాయా లేకపోతే ఎందుకంత మౌనం వహిస్తున్నారు అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణదారులు తమ పరిధి దగ్గర సమీపంలోని గ్రామాలను విభజించుకుని మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నట్లు సమాచారం. ఒక్కో లైసెన్స్ కింద 2 నుంచి 3 జిట్టు షాపులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్కడికి గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా అధిక రెట్లు వసూలు చేస్తున్నారు. అన్న సమాచారం 1 క్వాటర్ కు అదనంగా రూ.30 నుంచి రూ 40 వరకు వసూళ్లు చేస్తున్నారు. అన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి డిమాండ్ బట్టి ధర మారుతూ ఉంటుంది రాత్రి టైం రేటు రాత్రి పగలు టైం రేటు పగలే పండగలు వస్తే చెప్పక్కర్లేదు మద్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఒక మద్యం దుకాణం




వినుకొండ నడిబొడ్డులో స్కూలుకు ముందు భాగంలో ఉండటమే కాకుండా స్కూల్లో ఉండవలసిన పిల్లలకు ఎదురుగా ఈ మద్యం దుకాణం నుండి మద్యం తీసుకువెళ్లి స్కూలు ఆవరణలో కూర్చొని మద్యం సేవించడం ఎంతో ఇబ్బందికరంగా ఉందని స్కూల్ పిల్లల తెలియచేస్తున్నారు మద్య నిబంధనలకు ప్రకారం బడులకు కుడులకు దూరంగా ఉండాల్సిన మద్యం దుకాణాలు బడులకు బుడులకు దగ్గరగా ఉండటం వల్ల ఎంతో ఇబ్బందికరంగా ఉందని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలుతెరిచి ఇలాంటి దుకాణాలు అరికట్టాలని ఒక లైసెన్స్ తో 45 దుకాణాలు నడుపుతున్న వాటిని నియంత్రించాలని ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ మద్యం ప్రియులకు మద్యం అందిస్తున్నాయి. ఈ దందా అంతా ఎక్సైజ్ అధికారుల కనుసైగలోనే నడుస్తుందని, వారి అనుమతులతోనే నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

## నారీ... మోగించు బేరీ..!

**(మొదటి పేజీ తరువాయి)**

చేశారు. దీనిని జర్మన్ సామ్యవాది క్లారాజెట్కిన్ సమర్థించారు. 17 దేశాల నుంచి హాజరైన 100 మంది మహిళలు ఓటు, సమానహక్కు సాధించడానికి ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని భావించారు. 1911 మార్చి 19న 10 లక్షల మందికి పైగా ఆస్ట్రియా, డెన్మార్క్, స్విట్జర్లాండ్ దేశ మహిళలు ఉత్సవాన్ని నిర్వహించారు. ఇందులో ఓటుహక్కు, ప్రభుత్వ పదవులు కావాలని డిమాండ్ చేశారు. ఉపాధిలో లింగ వివక్షను వ్యతిరేకించారు. అమెరికాలో మాత్రం ప్రతి ఫిబ్రవరి చివరి ఆదివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. 1913లో తొలిసారిగా రష్యన్ మహిళలు ఫిబ్రవరి చివరి ఆదివారం మహిళా దినోత్సవాన్ని జరిపారు.

**1914 మార్చి 8 నుంచి**

మహిళలుతమవ్యక్తిత్వాన్ని కాపాడుకోవడానికి, హక్కుల సాధనకు ఎన్నో పోరాటాలను ఒక్కో దేశంలో ఒక్కో రీతిలో చేశారు. 1914 నుంచి చాలా దేశాల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచంలో మహిళా దినోత్సవాల తీరుతెన్నులు, ఉద్యమాలపై 1980 ప్రాంతంలో చరిత్రకారిణి రినీకోట్ పరిశోధన చేశారు.

**మహిళల పోరాటాలు..విజయాలు**

- 1814లో జర్మనీలో మహిళా దినోత్సవం నిర్వహించి ఓటుహక్కు కావాలని తీర్మానం చేశారు. 1918లో గానీ మహిళలకు అక్కడ ఓటుహక్కు లభించలేదు.
- 1917లో(గ్రెగొరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి8) సెయింట్ పీటర్‌బర్గ్ మహిళలు మొదటి ప్రపంచ యుద్ధం, రష్యాలో ఆహార కొరత నివారించాలని కోరారు. ఆ రోజే వస్త్ర పరిశ్రమలోని మహిళా శ్రామికులు అధికారుల హెచ్చరికలను లెక్క చేయకుండా వీధుల్లోకి వచ్చారు. తమ హక్కుల కోసం నినదించారు.
- మార్చి 8న అధికారిక సెలవుగా ప్రకటించడానికి బొల్షెవిక్, అలెగ్జాండర్, కొలెన్టైలువ్లాదిమిర్ లెనిన్‌ను ఒప్పించారు. కానీ అది 1965 నాటి దాకా అమల్లోకి రాలేదు.
- చైనాలో 1922 నుంచి మహిళా దినోత్సవాన్ని ప్రకటించినా సగం సెలవు రోజుగా పేర్కొన్నారు.
- 1977 తర్వాత ప్రాచ్య దేశాల్లోమహిళాదినోత్సవానికి ప్రత్యేకత వచ్చింది. మహిళల హక్కులు, ప్రపంచ శాంతి దినంగా మార్చి 8ని ప్రకటించాలని పిలుపువచ్చింది.
- అమెరికా 1994లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బిల్లును తయారు చేసింది.

**మహిళల లక్ష్యాలు ఇవే...**

నాయకత్వం, రాజకీయాల్లో అవకాశాలు, ఆర్థిక స్వావలంబన, మహిళలపై హింస, శాంతి, భద్రతల పరిరక్షణ, మానవత్వం,జాతీయ ప్రణాళిక, పరిపాలనలో సమానత్వం యువతకు ప్రాధాన్యందివ్వాలంగులైన మహిళలు, బాలికలకు అవకాశాలు ఇవ్వాలని మహిళా లోకం గత కొన్ని దశాబ్దాల నుండి పోరాటం చేస్తూనే ఉన్నారు. భారత్లో మహిళా హక్కుల ఉద్యమం పెద్ద ఎత్తున కొనసాగింది.

**పెద్ద ఎత్తున కొనసాగిన హక్కుల ఉద్యమం**

భారతదేశంలోతొలిసారిగా అహ్మదాబాద్‌లో అనసూయ సారాబాయ్ టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. మహిళలను సంఘటితం చేసిన వారిలో సుశీలా గోపాలన్, విమలా రణదివే, కెప్టెన్ లక్ష్మీసెహగల్, అహల్య రంగ్నేకర్, పార్వతీకృష్ణన్ ఉన్నారు. మహిళల ఉద్యమంతో కార్మికుల పని వేళలు, వేతనాలపై చట్టాలను చేశారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి 13న సరోజినినాయుడు జయంతి సందర్భంగా నిర్వహిస్తున్నారు.

**ఐరాస మహిళా దినోత్సవం ప్రకటనలు ఇలా..**

1996 – మహిళల గతం గుర్తించడం, భవిష్యత్తుకు ప్రణాళిక తయారు చేశారు
1997 – మహిళలు– శాంతి
1998 – మహిళలు, మానవహక్కులు
1999 – మహిళలపై హింసలేని ప్రపంచం
2000 – శాంతికి మహిళలను సమన్వయ పర్చడం జరిగింది.
2001 – మహిళలు, శాంతి, పోరాటాల నిర్వహణ
2002 – నేటి ఆఫ్గన్ మహిళ, నిజాలు, అవకాశాలు
2003 – లింగ సమానత్వం
2004 – మహిళలు, హెచ్ఐవీ/ఎయిడ్స్
2005 – లింగ సమానత, భద్రమైన భవిష్యత్తు నిర్మాణం
2006 – మహిళలు, నిర్ణయాలు
2007 – మహిళలు, బాలికలపై హింసలో శిక్ష తప్పించుకోకుండా చూడడం
2008 – మహిళలు, అమ్మాయిలు, పరిశోధన
2009 – మహిళలపై హింసకు వ్యతిరేకం
2010 – సమాన హక్కులు. సమాన అవకాశాలు
2011 – మహిళలు పని చేసేందుకు అవకాశాలు, విద్య, శిక్షణ, శాస్త్ర, సాంకేతిక రంగాల్లోకి ప్రవేశం
2012 – గ్రామీణ మహిళల సాధికారిత, పేదరికం, ఆకలి నిర్మూలన
2013 – మహిళలపై హింస నివారణకు కార్యాచరణ
2014 – అన్నింటా మహిళల పురోగతి
2015 – మహిళలను శక్తిమంతులుగా తయారు చేయడం
2017 – పని ప్రదేశంలో మహిళలు, 2030కి సమానత్వం
2018 – గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళల్లో మార్పు
2019 – మార్పు సాధించేందుకు టిప్రయత్నం
2020 – పురుషులతో సమానంగా హక్కులు
2021 – కొవిడ్–19 ప్రపంచంలో సమాన భవిష్యత్తును సాధించడం
2022 – మహిళల సమానత్వం, కార్యాచరణ రూపొందించి, జాతీయ మహిళా దినోత్సవానికి కొత్త గా వ్యూహాలు రూపొందించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ..

# మార్చి 31వరకు ఎస్ .హెచ్.ఓ.లో రాయితీతో మహిళలకు ఆరోగ్య పరీక్షలు

**- సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్**



గుంటూరు మేజర్ న్యూస్ :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు మహిళల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అత్యంత రాయితీతో మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్, పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గుంటూరు లోని 2/1 బ్రాడీపేట లో గల ఎస్ హెచ్ ఓ బిల్డింగ్ లోను, కొత్తపేటలోని ధర్మ భవన్ లో నిర్వహించే ఈ పరీక్షలలో 86 పరీక్షల కంప్లీట్ హెల్త్ చెకప్ తో పాటు మధుమేహం, థైరాయిడ్ ఎనీమియా, ప్రెగ్నెన్సీ, ఇన్ ఫెర్టిలిటీ, హిర్సుటీజం ప్రొఫైల్స్‌తో పాటు అన్ని రకాల హార్మోన్ పరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్, క్యాన్సర్ మార్కర్స్, మెమోగ్రామ్, పాప్ స్మియర్, ఎఫ్.ఎన్.ఏ.సి వంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్‌ను నిరోధించే హెచ్. పి.వి వ్యాక్సినేషన్ సదుపాయం కూడా రాయితీ ధరలలో అందిస్తున్నామన్నారు. పరీక్షలు చేయించుకున్న వారికి ఉచిత వైద్య సలహాలు అందజేస్తామన్నారు. అంతేకాక మార్చి 9వ తేదీ ఆదివారం ఉదయం 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమా వేశం మందిరంలో "మహిళల ఆరోగ్య సమస్యలపై శాస్త్రీయ అవగాహన సభ - ఉచిత వైద్య సలహా శిబిరం" నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

స్వర్గీయ బండ్లమూడి సీతారామయ్య, అఖిలేనమ్మ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో, పల్నాడు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆస్పత్రి సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నాదెండ్ల మండలం అమీన్సాహేబ్ పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో వైద్య పరీక్షలు ఏర్పాటు చేసినట్లు మండవ శేఖర్ చెప్పారు. ఈ శిబిరంలో మెల్లకన్ను,శుక్లం, కంటి నుంచి నీరు కారుట, నల్లగుడ్డు సాధారణ కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైతే శస్త్రచికిత్సలకు రిఫర్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్, ఆరోగ్యశ్రీ, ఓటరు కార్డుల జిరాక్స్ లను వెంట తెచ్చుకోవాలని చెప్పారు. పూర్తి వివరాలకు 81878 9 6699 నంబరులో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# పి.4 సర్వేకు సహకరించండి : ఎంపిడిఓ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం సర్వేకు ప్రజలంతా సహకరించాలని ఎంపీడీవో బండి శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఈ పి.4 గురించి సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ నెల 8 నుండి 18 వరకు జరుగుతుందన్నారు. దీని ద్వారా నిరుపేదలుగా ఉన్న 20 శాతం కుటుంబాలను గుర్తించి, గ్రామ సభల ద్వారా ఆమోదించి గవర్నమెంట్ ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, శివబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ ఎక్కిన బోటు



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

సముద్రంలోనో, నదులలోనో తిరగాల్సిన పడవ.. ఇదేంటి రోడ్డున పడి లారీ ఎక్కింది.. అని ఆశ్చర్య పోవద్దు. నదుల నుంచి ఇసుక రవాణాకు వినియోగించే ఈ బోటును నెల్లూరు నుంచి రాజమండ్రికి తరలిస్తున్నట్లు డ్రైవర్ తెలిపారు. శుక్రవారం తాడేపల్లి జాతీయ రహదారి మీదుగా లారీపై ఈ నావను ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నెమ్మదిగా తీసుకెళుతుండగా స్థానికులు ఆసక్తిగా తిలకించారు. ఇంత పెద్ద పడవా! అంటూ వాహన దారులు తమ వాహనాలు ఆపి సెల్ ఫోన్లతో ఫొటోలు తీసి సంబరపడిపోయారు.

# బ్రతుకు పోరాటంలో మహిళల పాట్లు

**నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

భరతమాత ఒడిలో జన్మనిచ్చిన మహిళా మా తల్లులు బ్రతుకు పోరాటంలో అనేక అగుచాట్లు పడుతున్నారు. నేటి యుగంలో ప్రతి మహిళా కుటుంబ భారంలో పురుషులతోపాటు భాగస్వామ్యరాలు అవుతుంది. సమాజంలో సగం ఉన్న మహిళలు పురుషులతో పాటు కుటుంబ భారాన్ని మోయడంలో తమ పాత్ర పోషిస్తున్నారు. నిద్రలేచిన దగ్గర నుండి తిరిగి పడుకునే వరకు గడియారంతో, పురుషులతో పోటీపడి శ్రమిస్తున్నారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు, పండ్లు, పూలు,పాలు,ఆటో నడపడం, ఆర్టీసీలో కండక్టర్లు, ఇస్త్రీ చేయడం, కుండలు అమ్మటం దగ్గర నుండి, వ్యవసాయ పనుల్లో అత్యధికంగా మహిళలు శ్రమిస్తుండడం కనిపిస్తుంది. 1976లో ప్రవేశపెట్టిన సమానత్వవేతన చట్టం ఆచరణలో విఫల మయ్యింది. ఈ చట్టం ప్రకారం కుల,మత,వర్గ భేదాలు లేకుండా సమాన హక్కు చట్టం రక్షణ కల్పిస్తుంది. పురుషులకు ఒక రకమైన వేతనాలు ఇస్తే, మహిళలకు మరొక రకమైన వేతనాలు ఇవ్వటం పరిపాటిగా మారింది. దేశంలో అత్యున్నత పదవుల్లో మహిళలు రాణించడంలో దేశంలో మహిళలకు ఉన్న గౌరవం ఏ పాటితో అర్థం చేసుకోవచ్చు. అన్ని రంగాలలో మహిళలు రాణిస్తూ, భర్తలకు చేదోడు... వాదోడుగా... సహకరిస్తున్నారు. పట్టణాలు, గ్రామాలలో సైతం తమ గృహాల్లో, టీ దుకాణాల్లో, చిల్లర కొట్టు, కుట్టు మిషన్, పాడి పరిశ్రమ, కూరగాయలు, పూలు అమ్మకము లాంటి మరెన్నో చిరు వ్యాపారాలను నిర్వహిస్తూ.. జీవనోపాధికి శ్రమిస్తున్నారు. మహిళలు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నారు. టైలరింగ్, బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్స్, కంప్యూటర్స్, సేల్స్ గర్ల్స్ వంటివి మహిళలకు సంబంధించిన అనేక వ్యాపారాలు పూర్తిస్థాయిలో చేపడుతున్నారు. కొన్ని వ్యాపారాల్లో మహిళలకు పురుషులు సహకరించడం విశేషం. సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం చేసుకున్న సంఘటనలు అనేకం. తమ సమస్యలపై ధర్నాలు నిర్వహించుట, మహిళల సమస్యలను పరిష్కరించుకుంటున్న సంఘటనలు కో కొల్లలు. రాబోయే రోజుల్లో పురుషుల కన్నా మహిళలదే పైచేయి అవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.









## మహిళా ఉపాధ్యాయులు సామాజిక ప్రగతి నిర్దేశకులు

**డాక్టర్ డి శ్రీను. రాష్ట్ర అధ్యక్షులు. డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్**



**గుంటూరు మేజర్ న్యూస్ :**
మహిళ ఉపాధ్యాయులు చక్కటి పాఠ్యాంశాల బోధన ద్వారా సామాజిక ప్రగతి నిర్దేశకులుగా మారాలని, బాధ్యతాయుతమైన కుటుంబ వ్యవస్థ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను అన్నారు. డెమొక్రటిక్ పిఆర్టియు ఆధ్వర్యంలో జలగం రామారావు మున్సిపల్ హై స్కూల్ గుంటూరు నందు. నిర్వహించబడిన. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ డెమొక్రటిక్ పి ఆర్ టి యు, ఉపాధ్యాయ సేవా దళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ల లో విద్యా ప్రమాణాలు పెంచడానికి వాటి బలోపేతానికి కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టేమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఖాజావలి మాట్లాడుతూ ఇటీవల రోజుల్లో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ సమాజానికి దిక్సూచిలా పనిచేస్తున్నారన్నారు. డెమొక్రటిక్ పిఆర్టియు గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షులు జువా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ సంఘం సందర్భంగా. గుంటూరు పట్టణము లో వివిధ ప్రభుత్వ పాఠశాల సందర్శించి విశిష్ట సేవలు అందించిన సుమారుగా 100 మంది మహిళలకు పురస్కారాలు అందజేయడం. సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా ప్రధాన కార్యదర్శి. బి కుమార్ రాజా. పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## వెనిగండ్లలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయాలి



పెదకాకాని, మేజర్ న్యూస్:- మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను ఏర్పాటు చేయాలని లీడ్ బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సుమారు 12 వేల మంది జనాభా ఉన్న వెనిగండ్ల గ్రామంలో ఉన్నారు. ఎంతోమంది వ్యవసాయం, రియల్ ఎస్టేట్, ఇతర దేశాల్లో చదువుకునే విద్యార్థులు, సుమారు 150 ఆటోలు, లారీలు, డాక్టర్లు, 157 మహిళా గ్రూపులు ఉన్నాయి. డిపాజిట్లు, వీరందరూ ఆర్థికపరమైన లోన్లు తీసుకొనుటకు పెద కాకాని లేదా గుంటూరు వెళ్ళవలసి వస్తుందని, అందుకు వెనిగండ్ల లోనే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయాలని జొన్నల వెంకట్ రెడ్డి కోరారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ తొలి జుమా నమాజ్

**తాడేపల్లి,మేజర్ న్యూస్:**
పవిత్ర రంజాన్ మాసంలోని తొలి శుక్రవారం మసీదులు కిటకిటలాడాయి. ఇస్లాంలో శుక్రవారం ఎంతో పవిత్రమైన రోజు కావడం...అదీ రంజాన్ మాసం తొలి శుక్రవారం కావడంతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శుక్రవారం ఉపవాస దీక్షకు ప్రాధాన్య పుణ్యం ఎక్కువగా ఉంటుందన్న నమ్మకంతో చిన్న, పెద్ద తేడా లేకుండా చాలామంది ప్రత్యేకంగా ఉపవాసం (రోజా) ఉన్నారు. రంజాన్ మాసం తొలి శుక్రవారాన్ని పురస్కరించుకుని మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని మసీదులు కిటకిటలాడాయి. చిన్నారులు, ఉపవాస దీక్షలు ఉన్న పెద్దలు నమాజ్ ప్రత్యేక దుస్తులు ధరించి టోపీ, సువాసన వెదజల్లే అత్తర్లు, కంటికి సుర్మాతో తరలివచ్చారు. నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారకనగర్ మస్జీద్ ఎ మొహమ్మద్ లో అబ్దుల్ కరీమ్ సలఫీ ఖుత్బా సందేశమిచ్చారు. రంజాన్ మాసంలో దైవభీతి (తఖ్వా) పెంపొందుతుందన్నారు. సహాబాల కాలంలో రంజాన్ మాసంలో చిన్నపిల్లలను సైతం ఉపవాసం ఉంచేవారని, మధ్యాహ్న సమయంలో చిన్నారులు ఆకలికి అలమటిస్తూ రోదిస్తుంటే ఆట బొమ్మలు ఇచ్చి మురిపించే



వారన్నారు. నేడు ముస్లిం పెద్దలే ఉపవాసం పాటించడం లేదని, ఇక పిల్లలు ఉపవాసం ఎలా ఉంటారని ప్రశ్నించారు. యుద్ధ సమయంలో ఎడారి వేడిమిని సైతం తట్టుకుని సహాబాలు ఉపవాసాలు పాటించారని గుర్తు చేశారు. సహాబాలు రంజాన్ ఉపవాసాలతో పాటు ఏడాది మొత్తం నఫిల్ ఉపవాసాలు కూడా పాటించేవారన్నారు. ఉపవాసం వల్ల దైవభీతి కలుగుతుందని, తద్వారా అల్లాహ్ ప్రసన్నత పొందవచ్చునన్నారు. రంజాన్ మాసం మగ్రిబ్ సమయంలో కొంత మంది నరకవాసులు (ఏకదైవారాధకులు)ను అల్లాహ్ జన్నత్ (స్వర్గం)లో ప్రవేశింపజేస్తారన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**మంగళగిరి, మేజర్ న్యూస్:**
ఆశ వర్కర్లుగా గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ ఏపీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్ వెంకట సుబ్బయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మంగళగిరి పట్టణ పరిధిలోని ఆటోనగర్లో గల వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి వీర పాండ్యన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఏఎన్ఎంలు చేయవలసిన పనులను ఆశా వర్కర్లు చేస్తూ మెరుగైన సేవలను అందిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 20 జిల్లాలలో ఆశా వర్కర్లు అధ్యక్ష కార్యదర్శులు తమ సమస్యలను పరిష్కరించాలని కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నామని ఆయన అన్నారు. ఏఎన్ఎం జీఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసుకుని ఆశా వర్కర్లుగా గత 15 సంవత్సరాలు నుండి విధులు నిర్వహిస్తున్నారని ఏఎన్ఎంలు చేయవలసిన పనులను ఆశా వర్కర్లే మెరుగైన సేవలు అందిస్తూ వారికి సర్వీస్ చేస్తూ వస్తున్నారని ఆయన అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మూడు అవకాశాలను ఆశా వర్కర్లకు కల్పించి



నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వెంకటసుబ్బయ్య అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లకు వయోపరిమితి కొంతమేరకే పరిమితం చేయడం జరిగిందని, విద్యా వైద్యం నిత్యవసరుకులు అత్యధికంగా పెరిగిపోయి చాలీచాలని జీతంతో వారి కుటుంబ జీవన విధానం భారంగా మారిందని ఆయన పేర్కొన్నారు. కనీస వేతనం 18 వేల రూపాయలు కల్పిస్తూ ప్రభుత్వ స్కీములు అన్ని వర్తింప చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా యూనియన్ గౌరవాధ్యక్షులు జి వేణుగోపాల్, ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు చందమాని, రాజ్యలక్ష్మి మల్లేశ్వరి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాల్లో కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేయాలి

**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ**

**మంగళగిరి, మేజర్ న్యూస్:**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి నగర పరిధిలోని ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పీజీ చదువుతున్న విద్యార్థులకు కామన్ పీజీ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షను రద్దు చేసి ఏ యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఆ యూనివర్సిటీ నిర్వహించే విధంగా చూడాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పీజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తీసుకోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో కిటకిటలాడుతున్న విద్యార్థుల నుండి నేడు విద్యార్థులు లేక డిపార్ట్మెంట్లు మూసివేసే ప్రసిద్ధికి తీసుకువచ్చింది అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో యువగళం పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్



రద్దు చేస్తాం, జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన విశ్వవిద్యాల యాలలో చేరలేక ఇక్కడ ఉన్న విద్యార్థులు వేరే జిల్లాలో సీటు వస్తే అక్కడకు పోలేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో ప్రవేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ప్రవేశాల వల్ల విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన కళాశాలలో చేరలేక ఉన్నత విద్యాశాఖ వారు కేటాయించిన కళాశాలలో చేరాలని తెలియజేయ దంతో విద్యార్థులకు ఇష్టం లేక కళాశాలకు వెళ్లలేక మానివేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాలలు విశ్వవిద్యాలయాలు విద్యార్థులు లేక భవిష్యత్తులో మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నత కొన్ని సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయకుండా ఈ ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలను గుర్తించి పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు, పీజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు మస్తాన్, నాగభూషణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్, కార్యవర్గ సభ్యులు యశ్వంత్ శివ, సాదిక్ బాబు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అధ్యక్షులు నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12న విజయవాడలో ధర్నా



తెనాలి(కొల్లిపర), మేజర్ న్యూస్

ఉపాధి హామీ వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనపై ఈ నెల 12న విజయవాడలో జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి కోరారు. కొల్లిపర మండల పరిధి లోని అత్తోట గ్రామంలోని ఉపాధి హామీ కూలీలను ఆయన శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ సమ్మర్ అలవెన్స్, పే స్లిప్పులు, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విజయవాడ అలంకార్ సెంటర్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు ధర్నా కరపత్రాలను అందించారు.

# ఎమ్మెల్సీ ఆలపాటి నేడు తెనాలి రాక
# ఘన స్వాగతం పలకనున్న కూటమి శ్రేణులు

తెనాలి, మేజర్ న్యూస్

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రికార్డు మెజారిటీతో ఎమ్మెల్సీ గా గెలుపొందిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ మొదటి సారి శనివారం తెనాలి రానున్నట్లు టిడిపి శ్రేణులు వెల్లడించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు ఆలపాటి పర్యటన వివరాలను శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియచేశారు. ఎమ్మెల్సీ అలపాటి కి కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలకనున్నట్లు చెప్పారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ఆలపాటి తెనాలి మండలం సంగం జాగర్లమూడి గ్రామం చేరుకోనున్నారు. అక్కడి నుండి భారీ ర్యాలీగా తెనాలి చేరుకుంటారని పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరి ప్రసాద్ తెలిపారు. తెనాలి మండలం సంగం జాగర్లమూడి వినాయకుని గుడి వద్ద నుండి అంగలకుదురు, సుల్తానాబాద్ చెంచుపేట ఓవర్ బ్రిడ్జి మీదుగా గంగానమ్మ గుడి, లక్ష్మి డీలక్స్ రోడ్ రజక చెరువు నుండి గాంధీ చౌక్ చేరుకుంటారు. అక్కడ నుండి బోస్ రోడ్డు పాత సత్యన్నారాయణ టాకీస్ రోడ్ నుండి వహాబ్ చౌక్



టెలిఫోన్ ఎక్సేంజ్ రోడ్ నుండి బోస్ రోడ్డు, టౌన్ చర్చ్ ప్రక్కనుండి ఎన్.వి.ఆర్ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకుంటారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసన సభ్యులు, పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు లు పాల్గొంటారని తెలిపారు. తెనాలి,వేమూరు నియోజకవర్గాల పార్టీ శ్రేణులు జన సేన,బీజేపీ కూటమి నేతలు వేల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో గుమ్మడి ప్రసాద్,అక్కిశెట్టి వేంకటేశ్వర రావు, కౌన్సిలర్ అన్నం పిన్నా రావు, మల్లవరపు విజయ్, మునిపల్లి దుర్గ, తవ్వా ప్రసాద్, ఫనిదపు దుర్గ, సులోచన, బుజ్జి, శ్యామ్, మహేష్, వెంకట్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీవధ్వజ ప్రతిష్ట మహోత్సవం

సత్తెనపల్లి మేజర్ న్యూస్:



పట్టణంలోని వడ్డవల్లిలో వెలసి వున్న శ్రీ వీర ఆంజనేయ స్వామి దేవాలయంలో జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. యావన్మంది భక్తులు ధ్వజస్తంభం ప్రతిష్టలో వేలాది మంది పాల్గొన్నారు. పూజ కార్యక్రమం హెూమం ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ అధికారులు ధర్మకర్తలు పుర ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి : ఎంపిడిఓ హేమలత

యడ్లపాడు,మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాల్లో ముందుం డాలని ఎంపిడిఓ హేమలత తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణం లో ముందుగా మహిళా దినోత్సవ వేడుకలను ఏపీ వీఆర్వో అసోసియేషన్, ఎపీజేఏసీ అమరావతి పల్నాడు జిల్లా మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మములో మండల తహశీల్దార్ విజయ శ్రీ, ఎంపీడీవో హేమలతా దేవి , ఏపీ జేఏసీ అమరావతి పల్నాడు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు ఉప తహసీల్దార్ ఎన్.అనూరాధ, ఏపీ జేఏసీ అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, కో ఆ పరేటివ్ డిపార్ట్మెంట్ మల్లేశ్వరి , పి టి డి సి డివిజన్ అధ్యక్షురాలు దిల్షాద్ బేగం, ఎం ఈ ఓ నాగరత్నం , మండలంలోని మహిళా ఉద్యోగులు, అన్ని గ్రామాల సచివాలయాల మహిళా ఉద్యోగులు,అందరూ గ్రామ రెవెన్యూ అధికారులు,మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా వక్తలు ప్రసంగిస్తూ మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించాలని, మహిళలు సమాజం లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని పేర్కొన్నారు.. జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనూరాధ మాట్లాడుతూ జిల్లా లోని మహిళా ఉద్యోగులు కొరకు షీ- బాక్స్ లను



ఏర్పాటు చేయవలసినది గా జిల్లా అధికారులకు సంఘం ద్వారా వినతిపత్రం అందజేశామన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ మహిళలు ఎన్నో ఒత్తిడులు ఎదుర్కొంటూ అటు కుటుంబ జీవితాన్ని, ఇటు ఉద్యోగ జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ కష్టపడి మంచి ఉన్నతి పొందాలని ఆకాంక్షించారు. ఎంపీడీవో ప్రసంగిస్తూ సమాజం లో మహిళలు దిన దిన అభివృధి సాధించి కుటుంబాన్ని, సమాజాన్ని ,గ్రామాన్ని తద్వారా దేశాన్ని అభివృద్ధి పథం లో ఉంచడం లో భాగస్వాములు కావాలని కోరారు. తిమ్మపురం వీఆర్వో జగన్మోహన రావు మాట్లాడుతూ ప్రతి మహిళా స్వయం కృషితో ముందుకు సాగాలని కోరారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కె. ఏ. చారి ప్రసంగిస్తూ 1908 సం.లో న్యూయార్క్ నగరంలో 15000 మంది మహిళలు తక్కువ పని గంటలు, మెరుగైన జీతం,జీవితం, ఓటు హక్కు కోసం ఉద్యమం చేశారు అన్నారు.అమెరికన్ సోషలిస్టు పార్టీ 1909 లో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది..1975 లో ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటిం చారు అని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు అనేక రకాలుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది అని తెలిపారు.మహిళా ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో చాలా సదుపాయాలు ,ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నది అని తెలిపారు ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు ఆధ్వర్యంలో సుమారు 96 సంఘాలు కలిసి పని చేస్తున్నారని వారి ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు చాలా ప్రయోజ నాలు సాధించారు అని తెలిపారు. తదుపరి మహిళా దినోత్సవ సందర్భంగా అధికారులు కేక్ కట్ చేశారు. తదనంతరం ఏపీ వీఆర్వో మరియు ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగ సభ్యులు మహిళా అధికారులకు శాలువాలతో సత్కరించి , మోమెంటో లు బహూకరించారు.

## పిఠాపురంలో జరగబోయే ప్లీనరీ విజయవంతం చేయండి: కిలారు

సత్తెనపల్లి మేజర్ న్యూస్ : పిఠాపురంలో జరగబోయే ప్లీనరీని విజయవంతం చేయమని నరసరావుపేట నియోజకవర్గ ఆవిర్భావ సమన్వయకర్త కీలారు రోశయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కార్తికేయ రెసిడెన్సులో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ 12వ వార్షికోత్సవ సందర్భంగా 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే ప్లీనరీ సమావేశానికి జన సమీకరణకు సంబంధించి జనసేన నాయకులతో సమాలోచన చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి తవిటి భవన్నారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి సిరిగిరి శ్రీనివాసరావు, సత్తెనపల్లి నియోజకవర్గ



కార్యాలయం ఇంచార్జ్ సిరిగిరి మణికంఠ, రాజుపాలెం మండల అధ్యక్షులు తోట నరసయ్య, ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్, జనసేన పార్టీ నాయకులు పగడాల నరసింహారావు, చెవుల ఆంజనేయులు, షేక్ గౌస్, అంబటి పున్నారావు తదితరు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

మేడికొండూరు, మేజర్ న్యూస్: మేడికొండూరు మండల పరిధిలోని కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ బాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు పి.శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి వైవి సుబ్బారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని మహిళ ఉపాధ్యాయులను, పాఠ శాల ఫిజికల్ డైరెక్టర్ షేక్ కరీముల్లా శిక్షణలో జాతీయ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన కొర్రపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థునిలు ఇంటూరు వాసంతి జొన్నకూటి



శ్రీవల్లి దేశవరపు కోమలి లను శాలువాతో సత్కరించి వారికి నగదు బహుమతిని అందించారు. వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కోటా శివ, జనసేన సోషల్ మీడియా నియోజకవర్గ బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు పసుపులేటి సాయి, కొండపోగు మహా లక్ష్మయ్య, చింత పెద్ద భద్రయ్య మరియు స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాదెండ్ల బ్రహ్మయ్య హత్య కేసులో పక్షపాత వైఖరి విడనాడి ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలి

### దళిత బహుజన ప్రజాసంఘాల డిమాండు

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :**

ప్రజా ఉద్యమ కారుడు కామ్రేడ్ నాదెండ్ల బ్రహ్మయ్య హత్యగావింపబడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రథమ వర్ధంతి సభను దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనం నందు బహుజన పొలిటికల్ నిర్వహించారు. బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్ సాదు మాలాద్రి అధ్యక్షతన శుక్రవారం ఉదయం సభ నిర్వహించారు. ఈ సభను భీం సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం స్వాగతం పలికి ప్రారంభించారు. కొలుత కామ్రేడ్ నాదెండ్ల బ్రహ్మయ్య చిత్రపటానికి నాయకులం దరూ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ నాదెండ్ల బ్రహ్మయ్యను విప్లవ ముసుగులోని అగ్రకుల హంతక ముఠా ఆది పత్య అహంకారుల చేతిలో అత్యంత దుర్మార్గంగా హత్యగావింపబడి సంవత్సరం పూర్తయినా ఇప్పటి వరకు పోలీసులు ముద్దాయి లను అరెస్టులు చేయకపోవడాన్ని వక్తలు తీవ్రంగా ఖండించారు. ఇంతవరకుముద్దాయిలను అదుపులోకి తీసుకోకుండా తాత్సా రం చేయటం పలు అనుమానాలకు దారి తీస్తుందని అనుమానం వ్యక్తం చేసారు. నాదెండ్ల బ్రహ్మయ్య హత్య కేసులో పక్షపాత వైఖరి విడనాడి ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం క్రింద మరణ భృతిని వెంటనే విడుదల చేయాలని, మృతుని కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాలని, ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని




వక్తలు డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి న్యాయపోరాటానికి సంసిద్ధం అయ్యేందుకు సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసారు. ఈ సభలోపాల్గొని బ్రహ్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ప్రసంగించిన వారిలో సామాజిక న్యాయ కేంద్రం రాష్ట్ర కన్వీనర్, హైకోర్టు అడ్వకేట్ వైకె, విరసం రాష్ట్ర నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్, వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. జె విద్యాసాగర్, బహుజన కెరటాలు వ్యవస్థాపకులు పల్నాటి శ్రీరాములు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పూరు నరసింహారావు, డి. బి.ఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, బహుజన మహాసభ జాతీయ అధ్యక్షులు జి. ఆర్. భగత్ సింగ్, జాతీయ బిసి బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, రజక జన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, వి సి కె పార్టీ మహిళా అధ్యక్షురాలు కె జయసుధ తదితరులు ప్రసంగించారు. అనేక దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు అనేకమంది వున్నారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సభ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**

గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశం గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు సూచన మేరకు పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామి శెట్టి రమేష్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలోని కేఎం కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, ఆవిర్భావ సభ నరసరావుపేట పార్లమెంటరీ సమన్వయకర్త కిలారు రోశయ్య పాల్గొన్నారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో నరసరావు పేట పార్లమెంటు సమన్వయకర్త కిలారు రోశయ్య మాట్లాడుతూ.. ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు జనసేన నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేయనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజవర్గ సమన్వయకర్త కటకం అంకారావు మాట్లాడుతూ.. మార్చి 14 జరిగే ఆవిర్భావ దినోత్సవానికి గురజాల నియోజవర్గం నుంచి భారీగా జనసైనికులు పాల్గొనబోతున్నారని, జనసైనికుల 10 సంవత్సరాల కల నెరవేరిన తరువాత మొదటి ఆవిర్భావ సభ సభని పండగలా చేసుకోబోతున్నారని అన్నారు. గురజాల నియోజవర్గంలో నాయకులు అందరం కలిసి ఆవిర్భావ సభను విజయవంతం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ వందకు వంద స్ట్రైక్ రేట్ తో అధికారంలోకి వచ్చిన దేశంలోనే మొట్టమొదటి పార్టీ జనసేన పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బడిదల శ్రీనివాసరావు, అంబటి మల్లి, నియోజవర్గ ఐటీ కోఆర్డినేటర్ మునగా వెంకట్, నియోజవర్గ అధికార ప్రతినిధి అడపా వెంకట్, జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాసిం సైదా, మాచవరం మండల అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, దాచేపల్లి మండల అధ్యక్షుడు పాముల కిషోర్, గురజాల మండల అధ్యక్షులు ఉప్పిడి నరసింహారావు, గురజాల కౌన్సిలర్ చింతకాయల కళ్యాణ్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుమర్తి మనీ, సలీం, వీర మహిళలు రమణ, మల్లేశ్వరి, శ్రీలత, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు గ్రామ పార్టీ అధ్యక్షులు మొదలగు వారు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ అనుబంధ సంస్థలు నిర్వహించిన బ్యాంకింగ్ లోన్స్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

ఈ రోజు నరసరావుపేట రావిపాడు రోడ్డు SV గ్రాండ్ లో జరిగిన యూనియన్ బ్యాంక్ అనుబంధ సంస్థలు నిర్వహించిన బ్యాంకింగ్ లోన్స్Mega MSME loan Outreach%నిర్వహించిన మెగా లోన్ మేలాకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మన MP లావు శ్రీకృష్ణదేవరాయలు, మన MLA "డా " చదలవాడ అరవింద బాబు, యూనియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ మాధవి, ఈ లోన్ మేళాలో పాల్గొని డ్వాక్రా గ్రూప్ మహిళలకి, మెప్మా గ్రూపు మహిళలకి, వివిధ రంగాల్లో ఉన్న పరిశ్రమలకు లోను ఇచ్చే లాగా వారికి అవగాహన అయ్యేలా తెలియచేసి, లోన్ ఇచ్చిన వారికి చెక్కులు అందజేయడం జరిగినది, ప్రతి ఒక్కరూ లోన్ మేలని ఉపయోగించుకొని లోన్ తీసుకొని బ్యాంకింగ్‌ను ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామంటూ నినదించిన కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం.... మేలుకో యువత.... మేలుకో అంటూ నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు నినదించి ప్రజలను ఆలోచింప చేశారు. అట్టహాసంగా నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన వందలాది మంది విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం 2కే వాక్ అండ్ పెస్ట్ 2025 పట్టణంలో నిర్వహించారు. ఈ 2కే వాక్ ను కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యువత ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎస్ ఎం సైదా



**నకరికల్లు మేజర్ న్యూస్**

సత్తనపల్లి నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎస్ఎం సైదా ఆధ్వర్యంలో శుక్రవారం రంజాన్ పండుగ పురస్కరించుకొని సత్తెనపల్లి నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన ఖురాన్ అవతరించిన నెల ఈ నెలలో ప్రతి ఒక్కరు ఎంతో నిష్టగా ఉపవాసాలు ఉంటారని వారికోసం ఈరోజు చిన్న ఇస్తారు విందు ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన అన్నారు రంజాన్ పండుగ ప్రతి ఒక్కరు మనకు ఉన్న స్థోమతలో చేతనైనంత ఉపవాసాలు ఉన్న సోదర సోదరీమణులకు అన్నదాన కార్యక్రమాలు మరియు ఇతర సేవా కార్యక్రమాలు చేయటం వలన ఆ దేవుడు ఆ కుటుంబాలను చల్లగా చూస్తాడని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మాదల నాగూర్ . మైనార్టీ నాయకులు. షేక్ ఖాసిం షేక్ సైదా సుభాని తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాల నిర్లక్ష్యానికి మరో అగ్రిగోల్డ్ బాధితురాలు బలి : కేతినేని అగస్టీన్

**పెదకాకాని మేజర్ న్యూస్ :-**





నారాకోడూరుకు చెందిన సుశీల అగ్రిగోల్డ్ కంపెనీలో ఏజెంట్ గా చేరి, జనం దగ్గర సుమారు రూ. 60 లక్షల వరకు డబ్బులు కట్టించి, కంపెనీలో కట్టియున్నారు. తన సొంత డబ్బులు కూడా అందులో ఉన్నవి. 2015 జనవరి 5వ, తేదీన కంపెనీ మూతపడటంతో, ఆమె ఎంతో ఒత్తిడికి గురైనది. బాధితులు కూడా ఆమెను డబ్బులు ఇవ్వాలని, ఇప్పించమని ఒత్తిడి చేసిన సందర్భాలు కూడా ఉన్నవి. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేసిన, చేస్తున్న ఉద్యమాలను చూసి, ఆమె కూడా పాల్గొంటు డబ్బులు వస్తాయని నమ్మకంతో కొంత ధైర్యంగా ఉంటున్నారు. ఈమధ్య అగ్రిగోల్డ్ భూములు కొంతమంది భూ బకాసుల వల్ల అన్యాక్రాంతం కావడం, అందులో కలపను భూ బకాసురులు దోచుకోవడం, దొంగలించడం చూసిన ఆమె ఇక డబ్బులు రావని ఆలోచనకు పోయి, ఎంతో మానసిక ఒత్తిడికి గురై, గుండె నొప్పితో ఈరోజు మరణించడం జరిగిందని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ భూ బకాసురుల నుండి భూమిని కాపాడి, దొంగలించిన కలపకు సంబంధించిన డబ్బులను కూడా రికవరీ చేసి ఇంకో బాధితుని మరణం జరగకుండా చూడవలసినటువంటి అవసరం ప్రభుత్వాలపై ఎంతైనా ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. సుశీల గారి పార్థివదేహానికి అగ్రిగోల్డ్ బాధితులు అసోసియేషన్ తరపున పొన్నూరు శేఖర్ నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేసి, వారి కుటుంబ సభ్యులను మీరు ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చడం జరిగింది.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలోని జడ్పీ హెచ్ఎస్ నూజెండ్ల పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా పాఠశాలలోని మహిళలను ఘనంగా సత్కరించిన ఉపాధ్యాయులు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వంటేరు. వి శ్రీనివాసరావు మహిళలకు శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ అంతర్జాతీయ మాహిళా దినోత్సవం మార్చి 8న జరుపుకోవడానికి కారణాలు ఏమిటి..? ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు పద్మావతి ,సునీత, సుకన్య,రాణి మరియు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచటంలో విధులు నిర్వహిస్తున్న మరియమ్మ , రాణి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## 15న వెంకటపాలెంలో శ్రీనివాస కళ్యాణోత్సవం

**కళ్యాణోత్సవంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు**

**విస్తృత స్థాయిలో ఏర్పాట్లు. చేస్తున్న అధికారులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



లోక కళ్యాణార్థం శ్రీనివాస కళ్యాణోత్సవం మార్చి 15వ తేదీ గుంటూరు జిల్లా, అమరావతి వెంకటపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జె.శ్యామలరావు తెలిపారు. శుక్రవారం అమరావతి, గుంటూరు జిల్లా వేంకటపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జె శ్యామలరావు, సిఆర్డిఏ కమిషనర్ కన్నబాబు, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ వినయ్ చంద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ తో కలసి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఏర్పాటుకు 2018లో ప్రభుత్వం వేంకటపాలెంలో 25 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. కళ్యాణోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు ప్రారంభించడం జరిగిందని, సిఆర్డిఏ కమిషనర్ కన్నబాబు, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లను సమన్వయం చేసుకుంటూ కళ్యాణోత్సవానికి పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్నారని తెలిపారు. కళ్యాణోత్సవం తిలకించడానికి దాదాపు 20 వేల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భక్తులు ఇబ్బందులు లేకుండా సంతృప్తిగా కూర్చొని కళ్యాణాన్ని వీక్షించేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జె శ్యామలరావు, సిఆర్డిఏ కమిషనర్ కన్నబాబు, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ వినయ్ చంద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ " శ్రీనివాస కళ్యాణోత్సవం " ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## ధైర్యానికి కేరాఫ్ జనసేన.. దొంగల ముఠాకి కేరాఫ్ వైసీపీ : గాదె

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




లాడ్జి సెంటర్లో ఉన్న జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు శుక్రవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పార్టీలో విదూషకుడిగా మారిపోయి అంబటి రాంబాబు నీతి వాక్యాలు చెబుతున్నాడు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం, అంబటి రాంబాబు మంత్రి నాదెండ్ల మనోహర్ గురించి మాట్లాడటం చూస్తే మతి వుండే మాట్లాడుతున్నారా అని అనుమానం కలుగుతోంది అని విమర్శించారు. వైసీపీ పార్టీ ఎమ్మెల్యేలు, జగన్ ఎవరెవరో వ్రాసిన పేపర్లు చదువుతూ ఏదో నోరుజారీ మాట్లాడిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దీనిపై అంబటి రాంబాబు ఏదో మహా నీతి మంతుడులాగా మాట్లాడటం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. వైసిపి నాయకులకు అసెంబ్లీలో మాట్లాడడానికి అవకాశం ఉందని, వారు ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారని అలాంటి వ్యక్తులు బడ్జెట్ గురించి మాట్లాడితే అసెంబ్లీలో మాట్లాడాలి కానీ బయట మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ జీతభత్యాలు మాత్రం వైసిపి ఎమ్మెల్యేలు కావాలని ప్రజల గురించి మాట్లాడానికి మాత్రం మరి అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు అసెంబ్లీకి వెళ్లి బడ్జెట్ మీద లేదా కనీస వారు గెలిచిన నియోజకవర్గాలు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని మాట్లాడే ప్రయత్నం కూడా కనీసం చేయట్లేదని, ముందు వెళ్లి మాట్లాడితే కదా సమయం ఎంత ఇస్తారు అని తెలిసేది. అంతేగాని వెళ్ళకుండా మీడియా ముందు కూర్చొని నంగనాచి మాటలు చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. నిన్న అంబటి జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ మీద అవాకులు చవాకులు పేలడం చూస్తే ఎంత బుద్ధిహీనులో అర్థం అవుతుంది. వారి మాటలు విని అంబటి రాంబాబుని రాష్ట్ర ప్రజలు బఫూన్ లగా చూస్తున్నారు అని అన్నారు. అసలు నాదెండ్ల మనోహర్ గారిని అనే స్థాయి అంబటి రాంబాబు గారికి ఉందో లేదో ఆలోచించుకొని మాట్లాడాలని అన్నారు. కనీసం ఆయన పక్కన నిలబడడానికి కూడా పనికిరాని అంబటి రాంబాబు మీడియా ముందుకొచ్చి దీర్ఘాలు తీస్తూ డైలాగులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గతంలో రాంబాబు మంత్రిగా చేసిన అరాచకాలు మీరు వెలగబెట్టిన బాగోతాలు అందరికీ తెలుసని, పేద పిల్లలు ప్రాణాలు కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న వారి కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ కింద వచ్చిన చెక్కులలో కూడా సగం డబ్బులు డిమాండ్ చేసిన నీతిలేని నాయకుడని, దొంగ లాటరీ టికెట్లు అమ్ముకున్న బ్రతుకు నీది అని అంబటి పై విరుచుకుపడ్డారు. అలాగే అక్రమ మైనింగ్ విషయంలో అప్పటి గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నువ్వు గీత గీసుకొని కొట్టుకున్న సంగతి మరచిపోయావా అని ప్రశ్నించారు. అలాగే రేషన్ బియ్యం అక్రమంగా అమ్ముకున్న మీ వాళ్ళను పట్టుకుంటే అది మసి పూసి మారేడుకాయ చేయటానికి మీ మీడియాలో మాట్లాడటం చూస్తే ప్రజలు కం(డి%శీ%చి మీ మొహం మీద ఉమ్మేస్తున్నారు అని అన్నారు. గతంలో రేషన్ బియ్యం విషయంలో మీరు చేసిన దోపిడీని బయటపెట్టి రేషన్ బియ్యాన్ని సక్రమంగా ప్రజలకు అందించే విధంగా మనోహర్ చర్యలు చేపడుతుంటే, అవి చూసి మీరు తట్టుకోలేక మీ ఛానల్ మీ పేపర్ ముందుకు వచ్చి నోటికి వచ్చినట్టు వాగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వైసిపి పాలనలో స్కీములు అన్ని స్కాములు తప్ప ఏమైనా ఉన్నాయా, ఉంటే చర్చకు వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. అలాగే జన సైనికులు చేస్తున్న విమర్శలపై రాంబాబు గారు వెటకారంగా మాట్లాడుతున్నారని, తమకు అంతకంటే వెటకారంగా మాట్లాడటం వచ్చని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలతో నడుపుతున్న పార్టీ అని ఏ రోజు కూడా తాము వైసిపి వాళ్లలాగా పనికట్టుకొని విమర్శించమని, ఎప్పుడైతే వైసీపీ వాళ్లు తమని విమర్శిస్తారో అప్పుడు మాత్రమే జనసేన పార్టీ స్పందించిందని అన్నారు. ఆ స్పందన చూసి తట్టుకోలేక సమాధానం చెప్పలేక రాంబాబు గారు మాట్లాడుతున్నారని అన్నారు. అలాగే అసలు ముందు ఈ ఐదేళ్లలో మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డికి అసెంబ్లీకి వచ్చే దమ్ము ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు. ఏటకారపు మాటలు దొర్లుతున్నాయి జాగ్రత్తగా మాట్లాడండి అంబటి అని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ జర్మనీ అని అంటే ఎందుకు వూరికే గింజుకుంటున్నారు అని, పవన్ కళ్యాణ్ అన్న విషయం కాకుండా జర్మనీలో మరేదైనా దాగుందా అని, అలాంటివి ఏమైనా ఉంటే తప్పకుండా బయటికి తీస్తామని అన్నారు. వైసీపీ పార్టీ అసలు రాజకీయ పార్టీ కానే కాదు దొంగల ముఠా పార్టీ అది అని విరుచుకుపడ్డారు. ధైర్యానికి కేరాఫ్ పార్టీ జనసేన... ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బిట్రగుంట మల్లిక, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, నక్కల వంశీ, 47వ డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.


# విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)

బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



# నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | |
| ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | పి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | పి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 |

"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.